## అన్నక్యాంటిన్లో నిదివంగతనేత ఎన్టీఆర్ సిఎంచంద్రబాబు ఫొటోలకు నమస్కరించి కృతజ్ఞతలు తెలిపిన వృద్ధుడు





**గిద్దలూరు పెన్ పవర్ డిసెంబర్ 23**

గిద్దలూరు పట్టణంలోని అన్నా క్యాంటీన్ వద్ద ఓ అరుదైన సంఘటన సోమవారం నాడు చోటుచేసుకుంది. అన్నా క్యాంటీన్ లో ఆహారాన్ని తినేందుకు వచ్చిన ఓ వృద్ధుడు భోజనం చేసిన అనంతరం దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్, ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటాలను చూసి కృతజ్ఞత భావంతో నమస్కరించి ఆనందంతో పొంగిపోయాడు.. అన్నా క్యాంటీన్ల ద్వారా పేదల కడుపు నింపడంపై ఆ వృద్ధుడు ఆనందం వ్యక్తం చేశాడు. దీనిబట్టి చూస్తే రాష్ట్రంలో ఎంతమంది పేదలకు అన్నా క్యాంటీన్లు కడుపు నింపుతుందో ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదని అనుకుంటున్నారు.

## 6వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలకు ఆహ్వానం




**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ డిసెంబర్ 23**

ఈనెల 28,29 తేదీల్లో విజయవాడ కె.బి.యన్ డిగ్రీ కళాశాల ఆవరణలో 6వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు కృష్ణా జిల్లా రచయితల సంఘం, ప్రపంచ తెలుగు రచయితల సంఘం సంయుక్త నిర్వహణలో జరుగునున్న సభలకు ప్రకాశం జిల్లా నుండి సాహితీ సంస్థల ప్రతినిధులకు ప్రత్యేక ఆహ్వానాలు వచ్చాయని నరసం రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు తేళ్ళ అరుణ,కళామిత్రమండలి (తెలుగు లోగిలి)సంస్థ జాతీయ అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మరావులు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈసభలకు ఉపాధ్యక్షురాలుగా, మహిళా ప్రతినిధుల సదస్సుకు అధ్యక్షురాలుగా, ఆత్మీయ అతిథి సత్కార గ్రహీతగా తేళ్ల అరుణను,ప్రధాన సభల నిర్వాహణ సారధ్య సంఘం కార్యదర్శిగా,సమన్వయ కర్తగా ,ఆత్మీయ అతిథులుగా డాక్టర్ నూనె అంకమ్మరావును, యువకలాల సమ్మేళనానికి సమన్వయ కర్తగా,ఆత్మీయ అతిథులుగా నరసం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింహాద్రి జ్యోతిర్మయి, నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షులు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ, మహతి తన్నీరు బాలాజీలను ఆహ్వానించినట్లు వారు తెలిపారు.అంతేగాక ఇంకా ఈకార్యక్రమంలో వక్తలుగా శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సమితి అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబు, ప్రముఖ కవి యు.వి.రత్నం, వి. ఝాన్సీదుర్గ, డాక్టర్ దారా సుబ్బారావు, సాంస్కృతిక ప్రతినిధులుగా మిడసల మల్లికార్జునరావు, గుంటూరు సత్యనారాయణ, డాక్టర్ సంతవేలూరి కోటేశ్వరరావు, నెమ్మాని సీతారామ మూర్తులు, యువ కవయిత్రులుగా పరాంకుశం కృష్ణ వేణి, బీరం అరుణ, బండారు సునీత, యువ కవి కందుల మధు, ఓరుగంటి ప్రసాద్,సిహెచ్ రామయ్య చౌదరి తదితరులు ఈ సభల్లో పాల్గొంటారని తెలిపారు. ఈసందర్భంగా ప్రపంచ తెలుగు రచయితల మహాసభలకు జిల్లా వాసులకు ప్రత్యేక ఆహ్వానాలు పంపిన ప్రపంచ తెలుగు రచయితల మహాసభల గౌరవాధ్యక్షులు, అవనిగడ్డ శాసనసభ సభ్యులు డా.మండలి బుద్ధప్రసాద్, సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు గుత్తికొండ సుబ్బారావు, డాక్టర్ జి.వి.పూర్ణచందులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.


## క్రిస్మస్ పర్వదిన వేడుకలకు ముస్తాబైన

# ప్రార్థన దైవ మందిరాలు (చర్చీలు)









**ఈనెల 25వ తేదీన క్రిస్మస్ పండుగ జరుపుకునేందుకు ఏర్పాటు చేసుకుంటున్నాం క్రైస్తవులు.**

**24వ తేదీ అర్ధరాత్రి చర్చిగంటల మ్రోగించి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొననున్న క్రైస్తవులు.**

**ఇళ్లను ,దైవ మందిరాలను ఆకర్షణయంగా ,అందంగా అలంకరించుకున్న క్రైస్తవులు.**

**కొమరోలు మండలంలోని క్రైస్తవులందరికీ హ్యాపీ క్రిస్మస్ అంటూ శుభాకాంక్షలు తెలుపుతున్న పెన్ పవర్ యాజమాన్యం, కుటుంబ సభ్యులు.**

**కొమరోలు పెన్ పవర్ డిసెంబర్ 23.**

మండలంలోని క్రైస్తవులు ఈనెల 25న జరగనున్న క్రిస్మస్ పర్వదినాన్ని ఆనందోత్సవాలతో భక్తిశ్రద్ధలతో జరుపుకునేందుకు ఏర్పాటు చేసుకుంటున్నారు. క్రైస్తవులు జరుపుకునే అతి ముఖ్యమైన పండుగలలో డిసెంబర్ 25 వచ్చే క్రిస్మస్ పర్వదినం ఆ తరువాత ఈస్టర్ పర్వదినం ముఖ్యమైనవి .డిసెంబర్ 25వ తేదీ బుధవారం రోజున క్రిస్మస్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకునేందుకు మండలంలోని క్రైస్తవులు అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నారు .ఇప్పటికే తమ ఇళ్లను, ఇండ్ల ప్రాంగణాలను సుందరంగా అలంకరించుకున్నారు. నూతన దుస్తులను, పర్వదినానికి అవసరమైన వస్తు సామాగ్రిని కొనుగోలు చేసి సిద్ధంగా ఉంచుకున్నారు. ఇకఆయా గ్రామాలలో గల దైవ మందిరాలను (చర్చిలను) రంగురంగుల విద్యుత్ దీపాలు, తోరణాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు .ఈ నెల 24వ తేదీ రాత్రి చర్చిలలో నిర్వహించనున్న సామూహిక ప్రార్థన కొరకు చర్చిల నిర్వహకులు, క్రైస్తవ మత పెద్దలు అవసరమైన ఏర్పాటు చేశారు .కొమరోలు లోని ఆర్ సి ఎం చర్చి లో జరిగే ప్రార్థనలో పాల్గొనేందుకు కొమరోలు తో పాటు పరిసర గ్రామాలకు చెందిన వందలాదిమంది క్రైస్తవ భక్తులు హాజరుకానున్నారు. వారి సౌకర్యార్థం కోసం భోజన వసతి ఏర్పాట్లు చేస్తున్నారు . ఏసుప్రభు జన్మించిన పూరిపాకను దైవ మందిరాల ప్రక్కన ఏర్పాటుచేసి అందంగా అలంకరించారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని అన్ని దైవ మందిరాలలో ఈనెల 24వ తేదీ అర్ధరాత్రి చర్చిగంటలు మ్రోగనున్నాయి. కొమరోలు మండలంలోని క్రైస్తవులందరికీ పెన్ పవర్ యాజమాన్యం ,పెన్ పవర్ కుటుంబ సభ్యులు , హ్యాపీ క్రిస్మస్ అంటూ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.



## భారత భాగ్య విధాత...

# జీవన సౌభాగ్య ప్రదాత "రైతన్న"...

### జన విజ్ఞాన వేదిక రాష్ట్రనాయకులు పి.స్వరూపరెడ్డి......



**గిద్దలూరు పెన్ పవర్ డిసెంబర్ 23**

వ్యవసాయము అనే పదములో సాయం ఉందని, అగ్రికల్చర్ అనే మాటలో కల్చర్ ఉందని, ప్రపంచానికి కల్చర్ ను, సాయం చేసే గుణాన్ని నేర్పిన ఒకే ఒక్క స్ఫూర్తి" రైతన్న" అన్నారు. జాతీయ రైతు దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని జన విజ్ఞానవేధికా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రైతు లేనిదే మనిషి లేడని, రైతు దేశానికి వెన్నెముక లాంటివాడన్నారు. రైతు అహర్నిశలు కష్టపడితే తప్ప మనము తినే అన్నం కంచంలోకి రాదన్నారు. ఈరోజు దేశవ్యాప్తంగా ఆరోగ్యంగా భోజనం చేస్తున్నామంటే అది రైతు వల్లే నే అన్నారు. రైతు కష్టపడిన, శ్రమకు తగ్గ ఫలితం దక్కుతుందనే నమ్మకం లేదన్నారు. రైతులు అటు ప్రకృతి మీద, ఇటు ప్రభుత్వం మీద భారం వేసి జీవనం కొనసాగిస్తున్నారు అన్నారు. ఒకవైపు అతివృష్టి, మరొకవైపు అనావృష్టి అనునిత్యం వెంటాడుతూనే ఉన్నాయన్నారు. దేశాన్ని రక్షించే జవాన్లకు ఎంత ప్రాముఖ్యత ఉందో, పట్టెడన్నం పెట్టే రైతన్న కూడా అంతే ప్రాముఖ్యత ఉందన్నారు. అందుకే జై జవాన్, జై కిసాన్ అనే నినాదం యావత్ భారతావనిలో నినదిస్తోందని స్వరూప రెడ్డి పేర్కొన్నారు రైతే మనకు అన్నం పెట్టే దేవుడన్నారు.

## సీనియర్ నాయకులు కోటేశ్వరరావుకు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు





**గుడ్లూరు, పెన్ పవర్, డిసెంబర్ 23**

మండలంలోని పాజర్ల గ్రామానికి చెందిన సీనియర్ టీడీపీ నాయకులు, మాజీ సర్పంచ్ ఉమ్మడిపోలు కోటేశ్వరరావు పార్థీవదేహానికి పూలమాల వేసి కందుకూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు ఘన నివాళులర్పించారు. కోటేశ్వరరావు అనారోగ్యంతో బాధ పడుతూ చెన్నైలోని విజయ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ సోమవారం వేకువజామున మృతి చెందారు. విషయం తెలిసిన కందుకూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు పాజర్ల లోని ఆయన నివాసానికి చేరుకొని, కుటుంబ సభ్యులను ఓదార్చి కొంత సమయం వారితో ముచ్చటించి, తన సానుభూతిని తెలియజేశారు. సీనియర్ నాయకులు కోటేశ్వరరావును అకస్మాత్తుగా కోల్పోవడం చాలా బాధాకరం అని పోతుల అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, మాజీ ఎంపీపీ పొట్టేళ్ల మురళి, ఏసుదాస్, సర్పంచ్ పాటి వెంకటేశ్వర్లు, చిత్తారు మల్లికార్జున, గద్దగుంట శ్రీనివాసులు, రామకృష్ణ, జాజుల మధు, చిత్తారు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ లో 68 ఫిర్యాదులు

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ డిసెంబర్ 23**



సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్, పోలీస్ అధికారులు ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) నిర్వహించారు. ఈ పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ కార్యక్రమంలో 68 ఫిర్యాదులు వచ్చాయి. పోలీస్ అధికారులు ఫిర్యాదుదారులతో ముఖాముఖీగా మాట్లాడి వారి ఫిర్యాదుల పూర్వాపరాలను అడిగి తెలుసుకుని, వాటిని చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో అందిన ఆయా ఫిర్యాదులపై జిల్లా ఎస్పీ సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి వెంటనే చట్ట ప్రకారం విచారణ జరిపి భాదితులకు త్వరితగతిన న్యాయం అందించేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ కలహాలు, భర్త/అత్తారింటి వేధింపులు, చీటింగ్/జాబ్ ఫ్రాడ్, భూ వివాదాలు మరియు ఇతర సమస్యల గురించి ప్రజా పిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో ఒంగోలు రూరల్ సీఐ యన్. శ్రీకాంత్ బాబు, ఐటి కోర్ సీఐ సూర్యనారాయణ, ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సైలు రజియా సుల్తాన్, ప్రభాకర్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# హెల్మెట్ తప్పని సరి





**పీసీ పల్లి పెన్ పవర్ డిసెంబర్ 23**

ద్విచక్ర వాహన దారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని ఎస్సై జి కోటయ్య తెలిపారు. సోమవారం స్థానిక పీసీ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల ప్రజలకు హెల్మెట్ మరియు ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన కల్పించారు . ముందుగా బైక్ ర్యాలీ నిర్వహించారు . అనంతరం పెదచెర్లోపల్లి బస్టాండ్ సెంటర్లో వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో జరిగిన రోడ్డు ప్రమాదాలలో ఎక్కువ మంది హెల్మెట్ ధరించకపోవడం వలన మరణించినట్లు తెలిపారు. అంతే కాకుండా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన ట్రాఫిక్ నిబంధనలపై ఉత్తర్వులను ప్రజలు తప్పకుండా పాటించాలని తెలిపారు . ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, సరియైన పత్రాలను వారి వెంట తీసుకువెళ్లాలి అన్నారు . పరిమితికి మించి ఆటోలలో ప్రయాణికులను ఎక్కించరాదని, ఎవరైనా నియమ నిబంధనలను అధిక్రమించినట్లయితే అట్టివారి వాహనాలను అదుపులోకి తీసుకొని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కి పంపడం జరుగుతుందని చెప్పారు.

# విద్యార్థినిలు అన్ని రంగాల్లో రాణించాలి

**మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరెడ్డి**



**పొదిలి, పెన్ పవర్ డిసెంబర్ 23**

విద్యార్థినులు అన్ని రంగాల్లో రాణించాలని మండల విద్యాశాఖ అధికారి ఎం శ్రీనివాసరెడ్డి కోరారు సోమవారం నాడు స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు యు టి ఎఫ్ ఆధ్వర్యంలో ఎస్ ఎస్ సి మెటీరియల్ ను పంపిణీ జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యాశాఖ అధికారి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థినులు అత్యధిక మార్కులు సాధించి, పాఠశాలకు మంచి పేరు తీసుకుని రావాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మానవతా సంస్థ అధ్యక్షులు సామంతపూడి నాగేశ్వరరావు, మానవతా సంస్థ కన్వీనర్ కల్లం వెంకటసుబ్బారెడ్డి, యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి జి రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ వి ఎస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్పందన విద్యాసంస్థలలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



**గిద్దలూరు పెన్ పవర్ డిసెంబర్ 23**

రాచర్ల మండల కేంద్రంలోని స్పందన విద్యాసంస్థల నందు సోమవారం నాడు సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఐ ఎల్ ఎం బెంగుళూరు వారి పర్యవేక్షణలో విద్యార్థినీ విద్యార్థులచే ప్రదర్శించిన స్కిట్, నృత్యాలు , గీతాలు ప్రేక్షకులను ఎంతగానో అలరించాయి. ఈ సంధర్భమగా పాఠశాల చైర్మన్ పేర్ల పరమేశ్వర రెడ్డి కేక్ కట్ చేసి విద్యార్థినీ విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ పేర్ల సుధీర్ కుమార్ రెడ్డి ఉపాద్యాయినీ ఉపాద్యాయులు పాలొన్నారు.

# సీపీఎం 27వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి -జీ.వెంకటేశ్వర్లు

**గుడ్లూరు, పెన్ పవర్, డిసెంబర్ 23**

ఫిబ్రవరి 1, 2,3, తేదీలలో నెల్లూరులో జరుగు సీపీఎం 27 మహాసభలను జయప్రదం చేయాలని, గుడ్లూరు, లింగసముద్రం ఏరియా కమిటీ కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు ప్రజలకు పిలుపునిచ్చారు. గుడ్లూరు ఏరియా కమిటీ మరియు ముఖ్యుల సమావేశం మద్దిశెట్టి జాలయ్య అధ్యక్షతన గుడ్లూరులోని రామాల శివరామరెడ్డి ఆవరణలో సోమవారం జరిగినది. నెల్లూరు జిల్లా అంటే పోరాటాల పురిటి గడ్డ. భరతమాత ముద్దుబిడ్డ కామ్రేడ్ సుందరయ్య, పేదల పెన్నిధి కామ్రేడ్ జక్కా వెంకయ్య, పేదలకు అతి తక్కువగా వైద్యం అందించే డాక్టర్ రామచంద్ర రెడ్డి హాస్పిటల్ అది నేతలు రామచంద్రారెడ్డి డాక్టర్ జెట్టి శేషారెడ్డి యోధాని యోధులు పుట్టిన గడ్డ నెల్లూరు అని గుడ్లూరు ఏరియా కార్యదర్శి వెంకటేశ్వర్లు అన్నారు. 40 సంవత్సరాల క్రితం రాష్ట్ర మహాసభలకు ఆతిథ్యం ఇచ్చి జయప్రదంగా మహాసభలను జరిపిన చరిత్ర నెల్లూరుకు ఉందని, మరలా 27వ మహాసభలకు ఆతిథ్యం ఇస్తుందన్నారు. ఈ మహాసభలు ముగింపుగా ఫిబ్రవరి మూడవ తేదీన వేలాది మందితో



ఎర్రదండు కవాతు చేస్తుందన్నారు. బహిరంగ సభలో సీపీఎం పోలేట్ బ్యూరో సభ్యులు ఎం.ఏ.బేబి, బివి రాఘవులు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రమేష్ తదితరులు పాల్గొని ప్రసంగిస్తారన్నారు. ఈ మహాసభల జయప్రదం కోసం, గుడ్లూరు, లింగసముద్రం, ప్రజలు మేధావులు అభ్యుదయవాదులు కార్మిక కర్షకులు కృషి చేయాలని, ఆర్థిక సహాయ సహకారాలు అందించాలని సిపిఎం



ఏరియా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు కోరుతున్నారు. ఈ సమావేశంలో గుడ్లూరు సిపిఎం కార్యదర్శి గుత్తి మల్లికార్జున, నాయకులు దామా కృష్ణయ్య, కొమరగిరి అంజయ్య, పాలకుర్తి నాగేశ్వరరావు, పాలకీర్తి సైదులు, డి.బాలకోటయ్య, చేవూరు సిపిఎం కార్యదర్శి ఇరువురి బ్రహ్మయ్య, డి.పిచ్చయ్య, వర్ధినేని సిద్దయ్య, కొమరగిరి నాగేశ్వరరావు, నేలకూరి తిరుపాలు తదితరులు పాల్గొన్నారు.

# దేవకి వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న బైరెడ్డి, దారపనేని





**పెన్ పవర్ పామూరు డిసెంబర్ 23**

కనిగిరి నియోజకవర్గం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ చిన్ననాటి మిత్రులు భాగ్యలక్ష్మి మెడికల్ అండ్ ఫ్యాన్సీ ప్రోప్రయిటర్ దేవకి ఆంజనేయులు, శ్రీమతి లక్ష్మి కుమారి దంపతుల కుమారుడు వెంకట శివ భరత్, బాపట్ల జిల్లా మేదరమెట్ల గ్రామ వాస్తవ్యులు తవ్వా శ్రీనివాసరావు, శ్రీమతి శైలజ కుమారి దంపతుల కుమార్తె తేజస్విని ల వివాహ వేడుకలు పామూరు పట్టణంలోని శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానంలో ఆదివారం రాత్రి అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. చిన్ననాటి చిరకాల మిత్రులు దారపనేని చంద్రశేఖర్, దేవకి ఆంజనేయుల స్నేహబంధంతో కళ్యాణ వేదిక కళకళలాడింది. ఈ వివాహ వేడుకల్లో అద్దంకి ఆద్య వైద్యశాల ప్రముఖ వైద్యులు పొన్నం కిరణ్, విజయవాడ కీర్తి ఫైనాన్స్ అధినేత ఏలూరి విజయ చంద్రబాబు, తిరి వీధి రమణయ్య, పామూరు మాజీ సర్పంచ్ డివి మనోహర్ ప్రసాద్ దంపతులు, కనిగిరి మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ దర్శి రాము దంపతులు, దర్శి కృష్ణ, రమేష్, మహి, డాక్టర్ గోపీనాథ్, దర్శి వారి కుటుంబ సభ్యులు, దేవకీ వారి కుటుంబ సభ్యులు, తవ్వా వారి కుటుంబ సభ్యులు, పెండ్యాల వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

# ఉత్తమ సమాజ సేవకి బంగారు నంది పురస్కారం



**పుల్లల చెరువు పెన్ పవర్ డిసెంబర్ 23**

సమాజ సేవకులకు సార్డ్స సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ డాక్టర్ లక్ష్మి తోడేటి కి జాతీయ బంగారు నంది అవార్డు గత ఆదివారం హైద్రబాద్ రవీంద్ర భారతిలో నేషనల్ హ్యూమాన్ రైట్స్ వల్లూరి ఫౌండేషన్ వారు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన ఇరవై సంవత్సరాల సమాజ సేవలో ఇది నాలుగోవ నంది అవార్డుగా తీసుకోవాటం సంతోషంగా ఉందని ఆమె అన్నారు. ప్రజలకు సంతృప్తికరమైన సేవలందించినప్పుడే ఉద్యోగి ప్రతిభ తెలుస్తుందని.. ప్రతీ ఉద్యోగి తనలో ఉన్న ప్రతిభకు విజానాన్ని కూడా జోడించి ప్రజలకు సేవలు అందించడం ద్వారా ఇలాంటి గౌరవం దక్కుతుందన్నారు. ప్రతి ఉద్యోగి తాను అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు నమ్మకం కలిగేలా సేవలందిస్తూ తన ప్రగతి బాటలు వేసుకోవాలన్నారు. ఉద్యోగంలో చేరిన్పుడే ఒక లక్ష్యంతో పనిచేయాలని నిర్ధేశించుకుంటామని ఆలక్ష్యాల మేరకు కృషి చేస్తూ సాధించిన అనుభవాన్ని పంచుకోవటం ఆనందంగా ఉందని ఆమె అన్నారు. ఎదుటివారి ఎదుగుదల కోరుకున్నప్పుడే అందులో మన ప్రగతి కూడా ముడిపడి ఉంటుందన్నారు. అందుకే ప్రభుత్వం అందించే సేవలకు ఒక నిర్ధష్ట సమయాన్ని కేటాయించిందని గడువులోగా పనులు చేసే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేసి జవాబుదారితనాన్ని పెంచిందని ఆమె వివరించారు. పై అధికారులు ఎంత ఒత్తిడి పెట్టినా ఓపికగా సమాధానం చెప్పడం నేర్చుకోవాలన్నారు. ప్రజలతో సంబంధాలు నెలకొల్పుకుంటూ ముందుకు పోవాలని అప్పుడే మనపై ప్రజలకు గౌరవం పెరుగుతుందన్నారు.

# రద్దు చేసిన మార్కాపురం మెడికల్ కళాశాల నిర్మాణాన్ని కొనసాగించాలి - జిల్లా కలెక్టర్'కు వినతి పత్రం

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ డిసెంబర్ 23**

ఒంగోలు – జిల్లాలోని వెనుకబడిన పశ్చిమ ప్రకాశం మార్కాపురంలో గత ప్రభుత్వం ఏర్పాటు చేసి నిర్మాణం కొనసాగిన మెడికల్ కళాశాలను రద్దు చేసి ప్రైవేట్ భాగస్వామ్యంలో ఏర్పాటు చేయాలని చూస్తున్న కూటమి ప్రభుత్వ చర్యలు విరమించుకోవాలని మార్కాపురం మెడికల్ కళాశాల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. మార్కాపురం రెవిన్యూ డివిజన్ ప్రాంతమైన గిద్దలూరు, ఎర్రగొండపాలెం మార్కాపురం నియోజకవర్గాలలో అత్యధికంగా చెంచు గిరిజనులు, పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు వైద్యానికి నోచుకోక



ఇబ్బందులు పడే ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసి పూర్తికావస్తున్న నూతన మెడికల్ కళాశాలను రద్దు చేసి ప్రజల ఆశలపై నీళ్ల చల్లడం మంచిది కాదని వారు తమ వినతి పత్రంలో పేర్కొన్నారు. ప్రజల కనీస అవసరమైన వైద్య విద్య, ఆరోగ్యంకు సంబంధించిన మార్కాపురం మెడికల్ కళాశాల నిర్మాణానికి కొద్ది పాటు నిధులు ఇస్తే పూర్తవుతుందని, ఈ విద్యా సంవత్సరం నుండి మెడికల్ కళాశాల కొనసాగాల్సి ఉండగా మెడికల్ కళాశాల పనులు పూర్తిగా ఆపేసి, నియమించిన ప్రొఫెసర్లు, అధ్యాపక డాక్టర్లను, సిబ్బందిని వెనక్కి పంపేయడం మంచిది కాదని అన్నారు. ప్రస్తుతం ఉన్న జిల్లా ప్రభుత్వ సర్వ జన ఆసుపత్రిలో ఓపీల సంఖ్య150 నుండి 700కు పెరిగిందని దీనిని దృష్టిలో ఉంచుకొని మెడికల్ కళాశాల ఆవశ్యకతను గుర్తెరిగి మెడికల్ కళాశాలను పున ప్రారంభించాలని, ప్రభుత్వమే ఆధ్వర్యంలోనే కాలేజీ నిర్మాణం నిర్వహించాలని, నియమించిన డాక్టర్లను కొనసాగించాలని, మెడికల్ కాలేజి నిర్మాణానికి తగిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ వారు తమ వినతిపత్రంలో పేర్కొన్నారు. లేనిచో మెడికల్ కళాశాలను వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రారంభించేలా ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తూ తమ ఆందోళన ఉధృతం చేస్తామని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం మెడికల్ కళాశాల పరిరక్షణ కమిటీ కన్వీనర్ అందె నాసరయ్య, కోకన్వీనర్ డీకేఎం రఫీ, డిసిసి అధ్యక్షులు షేక్.సైదా, కమిటీ సభ్యులు ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు వి.సుదర్శన్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గసభ్యులు జి.వి. కొండారెడ్డి,ఎంపీజే రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ రజాక్, తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు నూతన వస్త్రాల పంపిణీ



**పొదిలి, పెన్ పవర్ డిసెంబర్ 23**

పొదిలి నగర పంచాయతీలోని ఎస్ టి కాలనీలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి బుజ్జిబాబు సోమవారం నాడు పాఠశాలలో చదువుకుంటున్న పదిమంది విద్యార్థిని విద్యార్థులకు తన సొంత నిధులతో నూతన వస్త్రాలను అందజేశారు క్రిస్మస్ పండుగ సందర్భంగా ఆయన నూతన వస్త్రాలను మండల విద్యాశాఖ అధికారి ఎం శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా పేద విద్యార్థులకు అందించారు ఈ కార్యక్రమంలో సి ఆర్ పి లు సుబ్బారెడ్డి, వై కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

# గార్ల పేట ఉన్నత పాఠశాలలో ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు



**పొదిలి, పెన్ పవర్ డిసెంబర్ 23**

మర్రిపూడి మండలం లోని గార్ల పేట గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నాడు గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి బిక్షాలు ఆధ్వర్యంలో వేడుకలను ఎంతో అట్టహాసంగా నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం పాఠశాల గణిత ఉపాధ్యాయుడు శ్రీరామ్ మురళి మాట్లాడుతూ గణిత శాస్త్రానికి శ్రీనివాస రామానుజన్ చేసిన సేవలను, ఆయన ఆవిష్కరించిన సిద్ధాంతాలను, సూత్రాలను వివరించారు అలాగే శ్రీనివాస రామానుజన్ జీవిత చరిత్ర పట్ల జరిగిన వ్యాసరచన, మరియు వ్యక్తిత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో రమేష్, గౌస్ బాషా, రవి, స్వర్ణ శ్రీ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు

# వివేకానంద పాఠశాలలో ఘనంగా గణిత దినోత్సవం

**సింగరాయకొండ,పెన్ పవర్ డిసెంబర్ 23...**

మూలగుంటపాడు లోని శ్రీ వివేకానంద ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సోమవారం అంతర్జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ కె. మాల్యాద్రి గణిత దినోత్సవ ప్రాముఖ్యతను గురించి విద్యార్దులకు వివరించారు. గణిత శాస్త్రవేత్త శ్రీనివాసరామానుజన్ గణితానికి చేసిన సేవలను కొనియాడారు. విద్యార్దులు పలు గణిత నమూనాలు తయారు చేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు విద్యార్ధిని,విద్యార్దులు పాల్గొన్నారు.



